# నాలుగు విషయాల నుండి అతీతులు అవ్వండి ...25-10-87

**మాయాజీత్, ప్రకృతిజీత్‌గా తయారు చేసే బాప్‌దాదా తన పిల్లలతో అన్నారు -**

ఈరోజు బాప్‌దాదా తన యొక్క కమలాసనధారి శ్రేష్ట పిల్లలందరినీ చూస్తున్నారు. కమలాసనం బ్రాహ్మణుల శ్రేష్ట స్థితికి గుర్తు. ఆసనం అనేది స్థితికి మరియు కూర్చోవడానికి సాధనం. బ్రాహ్మణాత్మలు కమలస్థితిలో స్థితులై ఉంటారు అందువలనే కమలాసనధారిగా పిలవబడతారు. బ్రాహ్మణులు నుండి దేవతలుగా ఏవిధంగా అయితే అవుతున్నారో అదేవిధంగా ఆసనధారి నుండి సింహాసనాధికారిగా అవుతారు. చాలాకాలం లేదా తక్కువ కాలం ఎంత కాలం అయితే కమలాసనధారి అవుతారో అంతగానే చాలాకాలం లేదా తక్కువ కాలం రాజ్య సింహాసనాధికారిగా అవుతారు. కమలాసనం అనేది విశేషంగా బ్రహ్మాబాబా సమానంగా అతీతం మరియు అతి ప్రియ స్థితికి గుర్తు. బ్రాహ్మణాత్మలైన మీరు తండ్రిని అనుసరించేవారు అందువలన తండ్రి సమానంగా కమలాసనధారులు. అతీతం అయిన దానికి గుర్తు - వారు బాబా మరియు పరివారం అందరికీ అతి ప్రియంగా అవుతారు. అతీతం అంటే నాలుగు వైపుల నుండి అతీతం.

1. మీ దేహాభిమానంతో అతీతం. ప్రాపంచిక సాధారణ ఆత్మలకు నడుస్తూ, తిరుగుతూ, ప్రతి కర్మ చేస్తూ స్వతహాగా మరియు సదా దేహాభిమానమే ఉంటుంది; నేను దేహాన్ని అని వారు శ్రమ చేయరు, అనుకోకుండానే సహజంగానే దేహ స్మృతి ఉంటుంది. ఎలా అయితే అజ్ఞాని ఆత్మలు ఆత్మాభిమాని స్థితి నుండి అతీతంగా ఉంటారో అదేవిధంగా కమలాసనధారి బ్రాహ్మణాత్మలు కూడా దేహాభిమానంతో స్వతహాగానే అతీతంగా ఉంటారు. ఉండేదే ఆత్మాభిమానిగా; శరీరం యొక్క అభిమానం తనవైపుకి ఆకర్షించకూడదు. బ్రహ్మాబాబాని చూశారు కదా - నడుస్తూ తిరుగుతూ ఫరిస్తా రూపం లేదా దేవతా రూపం స్వతహాగా స్మృతిలో ఉండేది, ఇటువంటి సహజ దేహీ అభిమాని స్థితి సదా ఉండాలి; దేహాభిమానం నుండి అతీతం అని దీనినే అంటారు. దేహాభిమానంతో అతీతులే పరమాత్మకి ప్రియంగా అవుతారు.

2. దేహం యొక్క సర్వ సంబంధాలు అంటే దృష్టి, వృత్తి, కృతి అన్నింటితో అతీతం. దేహ సంబంధాలను చూస్తూ కూడా స్వతహాగానే ఆత్మిక లేదా దేహి సంబంధం యొక్క స్మృతిలో ఉండాలి. అందువలనే దీపావళి తర్వాత అన్నాచెల్లెళ్ళ పండుగ వస్తుంది. అంటే మీరు మెరిసే సితార లేదా అవినాశి జాగృతి దీపంగా అవుతారో అప్పుడు సోదరుల సంబంధం అవుతుంది. ఆత్మ సంబంధంతో అయితే సోదరులు అనే సంబంధం, సాకార బ్రహ్మావంశీ బ్రాహ్మణుల రూపంలో అయితే సోదరీ సోదరుల శ్రేష్ట శుద్ధ సంబంధం స్వతహాగానే స్మృతిలో ఉంటుంది. అతీతం అంటే దేహం మరియు దేహ సంబంధాలతో అతీతం.

3. దేహం యొక్క వినాశి పదార్థాలతో కూడా అతీతస్థితి. ఏ పదార్థం అయినా ఏ కర్మేంద్రియాన్ని అయినా విచలితం చేస్తుంది అంటే ఆసక్తి భావం ఉత్పన్నం అవుతుందంటే అది అతీతస్థితి కాదు. సంబంధాలతో అతీతంగా సహజంగానే అయిపోతారు కానీ సర్వ పదార్థాల ఆసక్తితో అతీతంగా, అనాసక్తంగా అవ్వటంలో సూక్ష్మరూపంలో ఆసక్తి ఉండిపోతుంది. చెప్పాను కదా - ఆసక్తి యొక్క స్పష్ట రూపం - కోరిక. కోరిక యొక్క సూక్ష్మ, మహీన రూపం - బాగుంది అని అనిపించటం. కోరిక లేదు కానీ మంచిగా అనిపిస్తుంది అంటారు ఈ మహీన రూపం కోరిక

Created by Universal Document Converter

రూపంలోకి కూడా మారవచ్చు. అందువలన దీనిని మంచిగా పరిశీలించుకోండి – ఈ పదార్ధాలు అనగా అల్పకాలిక సుఖ సాధనాలు ఆకర్షితం చేయటం లేదు కదా? సమయానికి ఏ సాధనం అయినా ప్రాప్తించకపోతే సహజ సాధన అనగా సహజయోగ స్థితి అలజడి అవ్వటం లేదు కదా? ఏ సాధనానికి అయినా వశమై అలవాటు కారణంగా బలహీనం అవ్వటం లేదు కదా? ఎందుకంటే ఈ సర్వ పదార్ధాలు అనగా సాధనాలు ప్రకృతి యొక్క సాధనాలు. కానీ మీరు ప్రకృతిజీత్ అనగా ప్రకృతి యొక్క ఆధారంతో అతీతులు, కమలాసనధారి బ్రాహ్మణులు. మాయాజీత్‌తో పాటు ప్రకృతిజీత్‌గా కూడా అవుతున్నారు. మాయాజీత్‌గా అవుతున్నప్పుడు మాయ మాటిమాటికి, భిన్న భిన్న రూపాలలో నా సహయోగులు మాయాజీత్‌గా అవుతున్నారా? అని ప్రయత్నిస్తూనే ఉంటుంది. అందువలన రకరకాల పరీక్షలు పెడ్తుంది. సహజంగా వదలదు. అదేవిధంగా ప్రకృతిజీత్‌గా అవుతున్నప్పుడు ప్రకృతి కూడా పరీక్ష పెడ్తుంది. ప్రకృతి ఏవిధంగా పరిక్ష పెడ్తుంది అంటే సాధనాల ద్వారా మిమ్మలందరినీ అలజడిలోకి తీసుకువస్తుంది. ఉదాహరణకి నీరు, ఇప్పటి వరకు నీటి ద్వారా పెద్ద పరీక్ష ఏదీ రాలేదు. నీటి ద్వారా తయారయ్యే సాధనాలు, అగ్ని ద్వారా తయారయ్యే సాధనాలు ఇలా ప్రకృతి యొక్క ప్రతి తత్వం ద్వారా తయారైన సాధనాలు మానవాత్మల జీవితంలో అల్పకాలిక సుఖానికి ఆధారం. ఈ తత్వాలన్నీ పరీక్ష పెడతాయి. ఇప్పుడైతే కేవలం నీటి యొక్క కొరత మాత్రమే వచ్చింది కానీ ఆ నీటి ద్వారా తయారయ్యే పదార్ధాలు మీకు లభించనప్పుడు ఆ సమయంలోనే మీకు అసలైన పరీక్ష. ఇలా సమయానుసారంగా ప్రకృతి ద్వారా కూడా పరీక్షలు రానున్నవి.

అందువలన దేహ పదార్ధాలపై ఆసక్తి లేదా ఆధారం నుండి కూడా నిరాధారంగా అంటే అనాసక్తంగా అవ్వాలి. ఇప్పుడైతే సాధనాలన్నీ మంచిగా ప్రాప్తించాయి, ఏ లోటు లేదు, కానీ సాధనాలు ఉన్నా, సాధనాలను ఉపయోగిస్తూ కూడా యోగస్థితి అలజడి అవ్వకూడదు. యోగియై ఉపయోగించుకోవడాన్నే అతీతం అని అంటారు. ఏమీ లేకపోవడాన్ని అతీతం అని అనరు. ఉన్నా కానీ నిమిత్తమాత్రంగా, అనాసక్త రూపంలో ఉపయోగించుకోవాలి. కోరికతో లేదా మంచిగా ఉన్నాయని ఉపయోగించుకోకూడదు. దీని యొక్క పరిశీలన తప్పక చేస్కోండి. ఎక్కడైతే కోరిక ఉంటుందో అక్కడ ఎంత ప్రయత్నించినా కానీ ఆ కోరిక మిమ్మల్ని మంచిగా అవ్వనివ్వదు. పరీక్ష సమయంలో శ్రమ చేయటంలోనే సమయం గడిచిపోతుంది. మీరు సాధనలో ఉండడానికి ప్రయత్నిస్తారు కానీ సాధనాలు తమ వైపుకి ఆకర్షించుకుంటాయి. మీరు యుద్ధం చేసి, శ్రమ చేసి సాధనాల యొక్క ఆకర్షణను తొలగించుకోవడానికి ప్రయత్నిస్తూ ఉంటారు ఆ యుద్ధం యొక్క పెనుగులాటలోనే పరీక్ష సమయం అంతా గడిచిపోతుంది. అప్పుడు ఫలితం ఏమయ్యింది? ఉపయోగించుకునే సాధనాలు సహజ యోగస్థితిని అలజడి చేశాయి కదా! ప్రకృతి ద్వారా పరీక్షలు అయితే ఇప్పుడు మరింత వేగంగా రానున్నాయి. అందువలన ముందు నుండే పదార్ధాల యొక్క విశేష ఆధారం – తినటం, త్రాగటం, ధరించటం, నడవటం మరియు సంపర్కంలోకి రావటం వీటన్నింటినీ పరిశీలించుకోండి. ఏ విషయం కూడా మహీన రూపంలో విఘ్నరూపంగా అవ్వటం లేదు కదా? దీనిని ఇప్పటి నుండే ప్రయత్నించండి. పరీక్ష వచ్చిన సమయంలో ప్రయత్నించటం కాదు, ముందు నుండే ప్రయత్నించకపోతే ఫెయిల్ అయ్యే అవకాశం ఉంది. యోగస్థితి అనగా ఉపయోగించుకుంటూ కూడా అతీత స్థితిలో ఉండటం. సహజ యోగి యొక్క సాధన, సాధనాలపై

Created by Universal Document Converter

అంటే ప్రకృతిపై విజయం పొందాలి. అవి లేకుండా నడవలేము, ఉండలేము, అందువలనే స్థితి అలజడి అయ్యింది అనేవిధంగా ఉండకూడదు. దీనిని అతీత జీవితం అని అనరు. మీరు ఎటువంటి సిద్ధిని పొందాలంటే మీ సిద్ధి ద్వారా అప్రాప్తి కూడా ప్రాప్తి యొక్క అనుభవం చేయించాలి. స్థాపన యొక్క ఆరంభంలో ఆసక్తి ఉందా, లేదా అనేది తెలుసుకోవడానికి మధ్యమధ్యలో తెలియకుండా కార్యక్రమాన్ని పెట్టేవారు. అంటే 15 రోజులు కేవలం ఎండిపోయిన రొట్టెలు, మజ్జిగ ఇచ్చేవారు, గోధమలు ఉన్నా కానీ ఇలా చేసి చూసేవారు. ఎటువంటి వ్యాధితో ఉన్నవారు అయినా కానీ ఆ 15రోజులు అదే భోజనం తినాలి. కానీ ఎవరూ అనారోగ్యం పాలవ్వలేదు. ఆస్మా ఉన్నవారికి కూడా బాగు అయిపోయింది కదా! ఈ కార్యక్రమం బాప్‌దాదా పెట్టారు అనే నషా ఉండేది కదా! విషం కూడా అమృతం అయిపోయింది (మీరా కథ) అని భక్తిలో చెప్తారు కదా! కానీ ఇక్కడైతే విషం కాదు, కేవలం ఎండిన రొట్టెలు మాత్రమే. నిశ్చయం మరియు నషా ప్రతి పరిస్థితిలో విజయీగా చేస్తుంది. ఇలా ఎండిపోయిన రొట్టెలు కూడా తినవలసిన పరిస్థితులు వస్తాయి. ఇప్పుడైతే సాధనాలు ఉన్నాయి. అందువలన పళ్ళతో కొరకలేకపోతున్నాము లేద జీర్ణం అవ్వవు అని అంటున్నారు. కానీ ఆ సమయంలో ఏం చేస్తారు? నిశ్చయం, నషా, యోగసిద్ధి యొక్క శక్తి ఉంటే ఎండిన రొట్టెలు కూడా మెత్తని రొట్టెల వలె పనిచేస్తాయి, నష్టం చేయవు. మీరు సిద్ధి స్వరూపం యొక్క నషాలో ఉంటే ఏదీ నష్టం చేయదు. హఠయోగుల ముందు పులి కూడా పిల్లి అయిపోతుంది, పాము కూడా బొమ్మ అయిపోతుంది కదా! కానీ సహజ రాజయోగి, సిద్ధి స్వరూప ఆత్మలైన మీ కొరకు ఇవేమీ గొప్ప విషయాలు కాదు. ఉన్నాయి కనుక విశ్రాంతిగా వాడుకోండి కానీ అవి సమయానికి మోసగించకూడదు; ఇది పరిశీలించుకోండి. పరిస్థితి స్థితిని క్రిందకి తీసుకురాకూడదు. దేహ సంబంధంతో అతీతం అవ్వటం సహజం కానీ దేహ పదార్ధాలతో అతీతం అవ్వటంలో చాలా మంచి ధ్యాస అవసరం.

4. పాత స్వభావ సంస్కారాలతో అతీతం అవ్వాలి. దేహం యొక్క పాత స్వభావ సంస్కారాలు కూడా చాలా కఠినంగా ఉంటాయి. మాయాజీత్‌గా అవ్వటంలో ఇవి కూడా చాలా పెద్ద విఘ్నరూపంగా అవుతాయి. కొన్నిసార్లు బాప్‌దాదా చూస్తారు - పాత స్వభావ సంస్కారాలనే పాము సమాప్తి అయిపోతుంది కానీ రేఖ మాత్రంగా ఉండిపోతున్నాయి అవి సమయం వచ్చేసరికి మాటిమాటికీ మోసగిస్తున్నాయి. ఈ కఠిన స్వభావ సంస్కారాలు కొన్నిసార్లు మాయకి ఎంతగా వశీభూతం చేసేస్తాయంటే తప్పుని కూడా తప్పుగా భావించరు. అనుభూతి శక్తి సమాప్తి అయిపోతుంది. దీని నుండి కూడా అతీతమవ్వాలి. దీని యొక్క పరిశీలన కూడా బాగా చేసుకోవాలి. అనుభూతి శక్తి సమాప్తి అయిపోయినప్పుడు తమ విషయాన్ని రుజువు చేసుకునేటందుకు ఒక అసత్యానికి వేయి అసత్యాలు చెప్పవలసి వస్తుంది. అంతగా పరవశం అయిపోతారు. స్వయాన్ని సత్యంగా రుజువు చేసుకోవటం కూడా పాత సంస్కారానికి వశీభూతం అయిన దానికి గుర్తు. 1. యదార్ధ విషయాన్ని స్పష్టం చేయటం 2. మొండిగా తమని తాము రుజువు చేసుకోవటం. ఇలా మొండిగా రుజువు చేసుకునేవారు ఎప్పుడూ కూడా సిద్ధి స్వరూపంగా కాలేరు. ఏ పాత స్వభావ సంస్కారం కూడా అంశమాత్రంగా కూడా దాగి ఉన్న రూపంలో మిగిలిపోలేదు కదా? అని పరిశీలించుకోండి. అర్ధమైందా? ఈ నాలుగు విషయాల నుండి అతీతం అయిన వారే బాబాకి ప్రియం మరియు పరివారానికి ప్రియం అని అంటారు. ఈవిధమైన కమలాసనధారిగా అయ్యారా? తర్వాత

Created by Universal Document Converter

అనుసరించటం అని దీనినే అంటారు. బ్రహ్మాబాబా కమలాసనధారిగా అయ్యారు అందువలనే నెంబర్‌వన్‌గా, బాబాకి ప్రియంగా అయ్యారు మరియు బ్రాహ్మణులకి ప్రియంగా అయ్యారు. వ్యక్త రూపంలో కావచ్చు లేదా ఇప్పుడు అవ్యక్త రూపంలోనైనా కావచ్చు. ఇప్పుడు కూడా ప్రతి ఒక్క బ్రాహ్మణుల మనస్సు నుండి ఏ మాట వస్తుంది? మా బ్రహ్మాబాబా! మేము సాకారంలో బాబాని చూడలేదు అని అనుభవం చేసుకోరు. నయనాలతో చూడకపోయినా కానీ మనస్సుతో చూశారు, బుద్ధి యొక్క దివ్యనేత్రాల ద్వారా చూశారు, అనుభవం చేసుకున్నారు. అందువలనే ప్రతి బ్రాహ్మణాత్మ మనస్సుతో నా బ్రహ్మాబాబా అని అంటారు. ఇది ప్రియమైన స్థితికి గుర్తు. నాలుగు రకాలైన అతీతస్థితి విశ్వానికి ప్రియంగా చేసింది. ఇదేవిధంగా నాలుగు రకాలుగా అతీతంగా మరియు సర్వులకి ప్రియంగా అవ్వండి.

**నలువైపుల ఉన్న కమలాసనధారులకి, అతీతం మరియు బాబాకి ప్రియమైన పిల్లలకు, సదా మాయాజీత్, ప్రకృతి జీత్ విశేషాత్మలకు, సదా తండ్రిని అనుసరించేవారికి, నమ్మకధారి పిల్లలకు బాప్‌దాదా యొక్క స్నేహ సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## తనువు, మనస్సు, ధనం మరియు సంబంధం యొక్క శక్తి.....29-10-87

సదా ఆరోగ్య భవ! అనే వరదానాన్ని ఇచ్చేవారు, సర్వశక్తివంతుడు అయిన శివబాబా తన పిల్లలతో అన్నారు -

ఈరోజు సర్వశక్తివంతుడు అయిన బాబా తన యొక్క శక్తిశాలి పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మ శక్తిశాలి అయ్యారు కానీ నెంబరువారీ. సర్వశక్తులు అనేవి తండ్రి యొక్క వారసత్వం లేదా వరదాత యొక్క వరదానం. తండ్రి మరియు వరదాత రెండు సంబంధాల ద్వారా ప్రతి ఒక్క బిడ్డకి ఈ శ్రేష్ట ప్రాప్తి జన్మతోనే లభిస్తుంది. జన్మతోనే బాబా సర్వశక్తులకు అధికారిగా అనగా జన్మసిద్ధ అధికారానికి అధికారిగా తయారు చేస్తారు కానీ పిల్లల నుండి సర్వశక్తుల యొక్క యజమానిగా తయారు చేస్తారు. వెనువెంట వరదాత అనే సంబంధం ద్వారా సర్వశక్తిభవ! అనే వరదానాన్ని ఇస్తున్నారు. పిల్లలందరికీ ఒకని ద్వారా ఒకే విధంగా డబల్ అధికారం లభిస్తుంది కానీ ధారణ చేసే శక్తి నెంబరువారీగా తయారు చేస్తుంది. బాబా అందరినీ మరియు సదా శక్తిశాలిగా తయారుచేస్తున్నారు కానీ పిల్లలే శక్తిననుసరించి తయారవుతున్నారు. లౌకిక జీవితంలో లేదా అలౌకిక జీవితంలో సఫలతకు ఆధారం - శక్తులే. ఎంతగా శక్తులు ఉంటాయో అంతగా సఫలత ఉంటుంది.ముఖ్య శక్తులు - తనువు, మనస్సు, ధనం మరియు సంబంధం. నాలుగు అవసరమే. ఒకవేళ నాల్గింటిలో ఏ శక్తి తక్కువగా ఉన్న కానీ జీవితంలో సదా మరియు సర్వసఫలతలు లభించవు. అలౌకిక జీవితంలో కూడా నాలుగు శక్తులు అవసరం. ఈ ఆలౌకిక జీవితంలో ఆత్మ మరియు ప్రకృతి రెండింటి ఆరోగ్యం అవసరం. ఆత్మ ఆరోగ్యంగా ఉంటే తనువు యొక్క కర్మలఖాతా లేదా రోగం శూలం నుండి ముల్లుగా అయిపోతుంది. మరియు

Created by Universal Document Converter